

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 117 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 3 సెప్టెంబర్ 2025 | వెల : 4/-





# రేవంత్ మాస్టర్ ప్లాన్

- రాజకీయ ప్రత్యర్థుల్ని కట్టడి చేసేందుకు చేతికి వచ్చే ఆయుధాలను ఎవరూ పక్క పార్టీలకు ఇవ్వరు
- అందుకే చాలా కేసుల్లో దమ్ముంటే విచారణ సీబీఐకి ఇవ్వాలన్న డిమాండ్లు వినిపిస్తూ ఉంటాయి
- ఎందుకు ఆ కేసులను సీబీఐ తీసుకుని కోల్డ్ స్టోరేజీలో పడేయడానికా అన్న కౌంటర్లు వస్తూంటాయి
- తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ ఇదే రాజకీయం జరిగింది.
- సీబీఐ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలు బీజేపీ గుప్పిట్లో ఉన్నాయని.. వారు ఏం చెబితే ఆ దర్యాప్తు అవి చేస్తాయనేది కాంగ్రెస్ పార్టీ విధానం.



### కేసీఆర్ ఆదేశాలతో

## కవిత సస్పెన్షన్

గత కొంతకాలంగా పార్టీ లైన్ దాటి ఆమె వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే

అయితే కవిత వ్యాఖ్యలతో పార్టీకి నష్టం కలుగుతోందనే ఈ నిర్ణయం

కవిత ప్రవర్తిస్తున్న తీరు తెన్నులు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నష్టం కలిగించే రీతిలోఉన్నందున బీఆర్ఎస్ అధిష్టానం తీవ్రంగా పరిగణించింది

తక్షణమే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయం

### ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల

## రుణం తీర్చుకుంటాం

- రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారు
- ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారు
- "భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు
- ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు.



హైదరాబాద్

రైతులకు ఉచితవిద్యుత్‌పై మాజీ సీఎం వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ - మిగతా3లో



## మనల్ని ఎవరూ ఆపలేరు.. వృద్ధిరేటుపై ప్రధాని మోదీ

- ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించింది
- ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోంది

### ఉద్యోగ సంఘాల జేపీసీతో భట్టి, శ్రీధర్‌బాబు చర్చలు..

## ఛలో హైదరాబాద్ వాయిదా



హైదరాబాద్

సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేపీసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి వర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.



### వాళ్ల ఆస్తుల తగాదాలతో

## మాకేం సంబంధం లేదు

ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారం

ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయి

ప్రజలు మా వెంట ఉన్నారు

ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదు.

మహేశ్‌కుమార్ గౌడ్



## రెండు కత్తుల సావాసం!

- భారత్, చైనాలను దగ్గర చేస్తున్న అమెరికా వ్యవహారశైలి
- ఆర్థిక వ్యవస్థల పటిష్ఠతకు దోహదపడే అవకాశం
- జనాభా పరంగా అతి పెద్ద దేశాల కలయిక సానుకూలమే

# ఎమ్మెల్యే మెప్పు కోసమే పుట్ట మధుకర్ పై విమర్శలు

**మంథని ఎమ్మెల్యేకు రాజకీయాలు నేర్పింది పుట్ట మధు కాదా..**

**మారుమూల పల్లెలు మంత్రికి కన్పించడం లేదా..**

**పది మంది ముందు మోకరిల్లిన కొండ శంకర్ నీతి మంతుడా.?**

**మంథని మాజీ ఎంపీపీపై బీఆర్ఎస్ నాయకుల ఫైర్.**




**మంథని,పెద్దపల్లి,సెప్టెంబర్02(సూర్యరేఖ)** మంత్రి శ్రీధర్‌బాబు,ఆయన సోదరుడు శ్రీనుబాబు మెప్పు కోసమే మాజీ ఎంపీపీ కొండ శంకర్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌పై విమర్శలు చేస్తున్నాడని పోతారం గ్రామశాఖ అధ్యక్షుడు కారంగుల సురేష్,యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆనాడు రాజకీయాలకు దూరమైన కొండ శంకర్‌ను గుర్తించి ఎంపీపీ పదవి ఇచ్చి సమాజంలో గౌరవం లభించేలా చేసిన మా నాయకుడు పుట్ట మధూకర్‌ను విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.మాజీ స్పీకర్ శ్రీపాదరావు మరణాంతరం హైదరాబాద్‌లో ఉన్న శ్రీధర్‌బాబును తీసుకువచ్చి రాజకీయ ఓనమాలు నేర్పించింది మా నాయకుడు కాదా అని ప్రశ్నించారు.ప్రతిపక్ష హెూదాలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించినా,నీట మునిగిన పంటలను పరిశీలించినా తప్పు పట్టడం మీ అవివేకానికి నిదర్శనమన్నారు.ఒక నాయకుడికి ఉన్న అన్ని లక్షణాలు మా మధన్నకు ఉన్నాయని,ఒక ప్రాంతం వైపు వెళ్తే అ దిశగా ఉన్న ఊర్లను ప్రజలను కలిసి వారి కష్టాలను తెలుసుకోవడం మా మధన్న అలవాటు అని,ఆ దిశగానే తూర్పు మారుమూల ప్రాంతాలైన దమ్మూరు,నీలంపల్లి,ముకునూరు.సర్వాయిపేట స్థంబంపల్లి లాంటి గ్రామాల్లో పర్యటిస్తాడని అన్నారు.కానీ చదువుకున్న గొప్ప వ్యక్తి అని చెప్పుకునే మంథని ఎమ్మెల్యే మాత్రం ఎక్కడ కార్యక్రమం ఉంటే అక్కడికే వచ్చి తిరిగి వెళ్తాడే కానీ ఆ ప్రాంతంలోని గ్రామాల ప్రజలను ఏనాడు కలువలేదన్నారు.ఈ ప్రాంతంలో మా నాయకుడు 19 బ్రిడ్జిలు కట్టించాడని,మరి మీ నాయకుడు ఎందుకు కట్టించలేకపోయాడని ప్రశ్నించారు.మా నాయకుడు కట్టిన బ్రిడ్జిలపై రావడానికి మీ నాయకుడికి ఇష్టం లేదా అని ఎద్దేవా చేశారు.పది మంది ముందు మోకరిల్లిన కొండ శంకర్ తన రాజకీయ జీవితం గురించి గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని,ఎంపీపీ పదవి వచ్చిన తర్వాత ఏం చేశాడో అందరికి తెలుసని అన్నారు.ఎంపీడీఓ కార్యాలయంలో అమర్చాల్సిన ఏసీని తన ఇంటికి బిగించుకున్నాడని ఆరోపించారు.అలాగే మాజీ ఎంపీటీసీ పెగడ శ్రీను ప్రశ్నించిన దానికి ఒక ఎంబీ రికార్డు మాత్రమే చూపించాడని,మరి మిగతా రెండు ఎంబీల మాటేమిటన్నారు.ఆఖరుకు మా నాయకుడితో పెట్రోల్ పోయించుకుని హైదరాబాద్ పోయి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని మా నాయకుడిపైనే అసత్య ఆరోపణలు చేస్తావా అని అన్నారు.ఇక మీదట మా నాయకుడిని విమర్శిస్తే నీ బండారం మొత్తం బయటపెడుతామని,పంచాయతీల పేరిట ఏం చేస్తున్నావో ప్రజలకు వివరిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంథని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్ గారు,ఎంపీటీసీల పోరం మాజీ అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్,బడిదల సతీష్,మల్లెపెల్లి మాజీ సర్పంచ్ ఎరుకల రవి,ఆసిఫ్,సమ్మయ్య,పిల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# 100శాతం ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి కావాలి





**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..**

**నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి..**

**మొక్కల సంరక్షణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలి..**

**ఇందిరమ్మ ఇండ్లు,వన మహెూత్సవం కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.**

**పెద్దపల్లి,సెప్టెంబర్02(సూర్యరేఖ)**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందుగానే జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 100శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల,వన మహెూత్సవం కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి క్రింద జిల్లాలో ఇప్పటి వరకు 4031 ఇండ్ల మార్కింగ్,1892 ఇండ్ల బేస్మెంట్,414 ఇండ్లు స్లాబ్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయిందని అన్నారు.జిల్లాలో మంజూరు చేసిన 1579 ఇందిరమ్మ ఇండ్లు మార్కింగ్ పెండింగ్ లో ఉందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ రావడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100శాతం మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని,మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు,పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్దిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని,ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు.వన మహెూత్సవం క్రింద నాటిన ప్రతి మొక్కకు సహాయార్థం కర్ర,ట్రీగార్డ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొక్కల జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు.బ్లాక్ ప్లాంటేషన్,అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని,రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని అన్నారు.వర్షాల తర్వాత సీజనల్ వ్యాధుల వ్యాప్తి అధికం అవుతుందని,మండల పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు.ఈ సమావేశంలో పీడి హౌసింగ్ రాజేశ్వర్ రావు,జడ్పీ సీఈవో నరేందర్,జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,ఎంపిడిఓ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మా సంస్థపై దుస్ప్రచారంచేస్తే సహించేది లేదు

**ఏపి,మునీబాయిలో మా సంస్థపై వేసిన కేసులో కోర్టులు పైల్ స్వీకరించలేదు**

**మా సంస్థకు జగిత్యాల పోలీసుల క్లిన్ ఛీట్**

**చట్ట బద్ధతను శంకించడం తగదు**

**సేవా సంస్థలు ట్రస్ట్ ఆక్ట్ పరిధిలోకి రావనీ ముంబాయి హైకోర్టు వ్యాఖ్యమా సంస్థకు లీగల్ డాక్యుమెంట్లున్నాయి**

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు నక్క గనీగారం**

**జగిత్యాల :** రెండు తెలుగు రాష్ట్రాల్లో మా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు, భాధితుల పక్షాన న్యాయం కోసం పోరాడితే జిర్ణించుకోలేని కొందరు వ్యక్తులు మా సంస్థపై దుస్ప్రచారం చేయడాన్ని సహించేదిలేదని జాతీయ మానవ హక్కుల మండలి రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం తేల్చి చెప్పారు.మంగళవారం సంస్థ సభ్యులతో కలిసి జగిత్యాలలో రాష్ట్ర అధ్యక్షులు గంగారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వేయి మంది సభ్యులతో సంస్థ తెలుగు రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ భాధితుల పక్షాన నిలబడుతూనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మా సంస్థపై కొందరు తప్పుడు సమాచారంతో న్యాయస్థానాలకు వెళ్ళితే ఏపీ, ముంబాయి హైకోర్టులు ఫైల్ స్వీకరించలేదని చెప్పారు.గత 9 నెలలనుండి మా సంస్థపై పేక్ అంటూ నిరాధారంగా ఆరోపణలు చేయడమే కాకుండా పోలీసులు, రిజిస్టార్ శాఖ అధికారులకు పిర్యాదులు చేసినప్పటికి జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ లోతుగా విచారించి మా సంస్థ డాక్యుమెంట్లన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయని లెటర్ ద్వారా క్లిన్ చిట్ ఇచ్చిన విషయం తప్పుడు పిర్యాదుదారులకు తెలియకపోవడం విచారకరమన్నారు.సేవా సంస్థలు

## రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి..

**వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి**



**జల్ పల్లి,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం దేప భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులతో కలిసి మహేశ్వరం మండలం చిన్నతూప్రాన్,పెద్దమ్మ తండా,తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ హర్షగూడ ప్రాంతాలలో పలు వినాయక మండపాల వద్ద ప్రతిష్ఠించిన గణనాథులను దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలతో అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల మన్ననలు పొందిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివగళ్ల యాదయ్య,సమత ప్రకాష్, యూసుఫ్ ఖాద్రి,గొల్లూరు రాజు,రాజు నాయక్, శ్రీకాంత్, ప్రకాష్, దంతోజు నరసింహచారి,ప్రసాద్, పాండునాయక్,శ్రీను నాయక్,వీరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భవిష్యత్తు కోసమే కాళేశ్వరం..

**బీఆర్ఎస్ నాయకులు**

**జల్ పల్లిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..**




**జల్ పల్లి,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రజల సంక్షేమం,రైతుల భవిష్యత్తు కోసమే ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని జల్ పల్లి బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మాజీమంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్,మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందన్నారు.కాళేశ్వరం ఓ మహత్తరమైన ప్రాజెక్ట్ అని,తెలంగాణ రైతాంగానికి నీటి సౌకర్యం కల్పించే లక్ష్యంతో నిర్మించబడిందన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు,తెలంగాణ రైతుల జీవనోపాధి మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ పై,కేసిఆర్ పై చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయ కక్ష సాధింపుతో, రాష్ట్ర ప్రజల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ,జల్ పల్లి మున్సిపాలిటీలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా సేవల విస్తరణ

**త్వరలోనే 275 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి**

**ఐటీ సంస్థలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు**

**టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్**

**ఐటీ సంస్థల ప్రతినిధులతో సమావేశం**

**హైదరాబాద్ :** ఐటీ కారిడార్ లో ప్రజా రవాణా సేవలను మరింతగా విస్తరిస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఐటీ కారిడార్ లో ప్రస్తుతం 200 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తుండగా.. త్వరలోనే మరో 275 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ), అసోసియేటేడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా(అసోచామ్), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్(టీఎఫ్ఎంసీ) సంయుక్తంగా ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనపై సాఫ్ట్వేర్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాయి. హైదరాబాద్ హైటెక్ సిటీలోని టెక్ మహీంద్ర క్యాంపస్లో సోమవారం సాయంత్రం జరిగిన ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఐటీ కారిడార్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల రవాణా అవసరాలకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఉద్యోగులకు క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఐటీ కంపెనీలకు అద్దెకు బస్సులను ఇచ్చే సదుపాయాన్ని కల్పించామని వెల్లడించారు. ఎలక్ట్రిక్ బస్సులతో పాటు మెట్రో డీలక్స్ బస్సులను అద్దెకు ఇస్తున్నామని, ఐటీ సంస్థలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.ప్రైవేట్ వాహనాల వినియోగం వల్ల ఐటీ కారిడార్ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవడం ఒక్కటే ట్రాఫిక్ నివారణకు ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ప్రతి ఐటీ సంస్థ కూడా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించాలని, ఉద్యోగులకు ఆ దిశగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకునే ఉద్యోగులకు ప్రోత్సహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో ఐటీ కారిడార్ లో అందిస్తోన్న రవాణా సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఐటీ కారిడార్ లో మెరుగైన రవాణా సేవల కోసం పలు ఐటీ సంస్థల ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వగా.. వాటిని పరిగణలోకి తీసుకుంటామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వారికి హామీ ఇచ్చారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ పాలకులు బురదజల్లడం హేయం







కాంగ్రెస్ అంటేనే మోసానికి చిరునామా...
రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి

**రాజేంద్రనగర్,సెప్టెంబర్02(సూర్యరేఖ)** కాంగ్రెస్ పాలకులు కాళేశ్వరం బురద జల్లేందుకు ప్రయత్నిస్తూ బీఆర్ఎస్ ను ప్రజల ముందు దోషిలా నిలబెట్టాలని కుట్రలు చేస్తున్నారని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు.తెలంగాణ జల ప్రధారమైన ప్రాజెక్ట్ కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజేంద్రనగర్ డైరీ ఫార్మ్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ధర్నా రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుక్కెడు నీళ్ల కోసం వందలాది బోర్లు వేసి నీళ్లు రాక ఎంతోమంది ప్రాణాలు పోయిన వాళ్ళ కుటుంబాలకు కాళేశ్వరం విలువ తెలసన్నారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపై నోటికి వచ్చినట్టు మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. నిజం ఎప్పటికైనా ప్రజలకు తెలుస్తుందని కాంగ్రెస్ పాలకులు ఎన్ని కుట్రలు చేసినా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం..రేవంత్ అసమర్థ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు.మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు అందుతున్న నీళ్లు కాళేశ్వర జలాలే అన్న విషయాన్ని ప్రజలు మర్చిపోవద్దు అని స్పష్టం చేశారు. అదేవిధంగా కాళేశ్వరాన్ని సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును ఎండబెట్టడమేనని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూడు బ్యారేజులు,15 రిజర్వాయర్లు,21 పంప్‌హౌస్‌లు 203 కి.మీ.సొరంగాలు,1531 కి.మీ. గ్రావిటీ కెనాల్,141 టీఎంసీల స్టోరేజ్ సామర్థ్యంతో నిర్మించిన మహత్తర ప్రాజెక్టు అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జహీర్ ముక్రం ఖాన్,నవీన్ కుమార్,నరేష్ ముదిరాజ్ గిరిబాబు రెహమాన్,ఎండీ ఆసిఫ్ బషీర్ రాజుగౌడ్ గఫూర్ గౌస్ రవీందర్ దేవదాస్ షిబుద్దీన్ నరేష్,నిష్కల్ రెడ్డి,ప్రతీక్ రెడ్డి శివ,శ్రావణ్ చిన్న హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి








రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి


**రాజేంద్రనగర్,సెప్టెంబర్02(సూర్యరేఖ)** గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి విలేజ్,ప్రగతికాలనీ,బృందావన్ కాలనీ హౌసింగ్ పలు ప్రాంతాల్లో గణనాధుని మండపాలను ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని,ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా నిమజ్జనానికి వినాయకులను తరలిస్తున్న మండప నిర్వాహకులకు తగిన జాగ్రత్తలు సూచనలు ఇచ్చారు.ప్రజలందరూ అధికారులను అన్ని విధాల సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను శాంతియుత వాతావరణంలో ఆనందంగా పండుగను జరుపుకోవాలని తెలిపారు.

## గణనాధుని పూజలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



**జల్ పల్లి,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్, బాలాపూర్ గ్రామంలో మల్లాపూర్ గణేష్ ఉత్సవ సమితి సహా వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి పూజలో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,టిపిసిసి కార్యదర్శి ఎలిమేటి అమరేందర్ రెడ్డి పాల్గొని,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటు వంగేటి మధుసూదన్ రెడ్డి,అచన శ్రీనివాస్,రాజేష్ ఠాకూర్ తదితరులు గణనాధులు సేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్లాపూర్ గణేష్ ఉత్సవ సమితి, యువజన సంఘం,బాల గణేష్ యువత సంఘం, ఆల్ ఫ్రెండ్స్ యువజన సంఘం,ఆదాపురం చెన్నారెడ్డి అసోసియేషన్ సభ్యులు అమరేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిల్లు,అఖిల్ రంగయ్య వెంకటేష్, నరేందర్ ఆరేకర్,అరవింద్ గౌడ్ సురేష్ గౌడ్ అంజా ఆశిక్ విజయ్ రాఘవేందర్ ఆనంద్, ప్రశాంత్,కే. అరవింద్ జి.శ్రీనివాస్ శివ సురేష్,శ్రీనివాస్ రెడ్డి, సీతారాంరెడ్డి శివరెడ్డి,ఉమేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## భూదరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలి



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సుల్తానాబాద్,పెద్దపల్లి, సెప్టెంబర్02(సూర్యరేఖ)** భూభారతి క్రింద వచ్చిన భూసమస్యల దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్ధం చేసి పెట్టుకోవాలని ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.భూభారతి పోర్టల్ కింద భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ రకాల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని,అసైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ బషిరుద్దిన్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## గణనాధున్ని దర్శించుకున్న సంద అరవింద్



**చాంద్రాయణగుట్ట,సెప్టెంబర్02(సూర్యరేఖ)** గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సంద అరవింద్ అన్నారు.చాంద్రాయణగుట్ట కామాక్షి భవన్ అపార్ట్‌మెంట్ గణేష్ మండపంలో ఆయన కుటుంబంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా సంద అరవింద్ స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.గణనాధుని దర్శించుకున్న వారిలో సంద అరవింద్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను జరుపుకోవాలి

నవరతన్ ఇండోరియా



**నాంపల్లి,సెప్టెంబర్02(సూర్యరేఖ)** జుమ్మేరాత్ బజార్ లోని దేవినగర్ లో గల ఉప్పల్లమ దేవాలయం గణేష్ కమిటీ సభ్యుడు సతీష్ కుమార్ నర్సింగ్ కుమార్,సాయి కుమార్ తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమానికి శ్రీ పరశురామ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు నవరతన్ ఇండోరియా పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నవరతన్ ఇండోరియాను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నవరతన్ ఇండోరియా మాట్లాడుతూ..ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించి,ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలని కోరారు.

## కొత్తగూడెం ధర్నాకు తరలిన టీబీజీకేఎస్ నాయకులు..

జెండా ఊపి బస్సును ప్రారంభించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.



**మంథని,పెద్దపల్లి,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని,లాబాల్లో వాటా ఇవ్వాలనే డిమాండ్‌తో భద్రాద్రి కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ నాయకులు తరలివెళ్లారు.మంథని పట్టణంలోని పాత పెట్రోల్ బంక్ చౌరస్తాలో మందమర్రి ఏరియా టిబిజికెఎస్ నాయకుల బస్సును మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ జెండా ఊపి ప్రారంభించారు.బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు..

## రాందేవ్ బాబా ఆలయంలో మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్,కు సన్మానం





**రాజేంద్రనగర్,సెప్టెంబర్02(సూర్యరేఖ)**రాందేవ్ బాబా ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆకాంక్షించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్ డివిజన్లో అరాంఘర్ సర్కిల్ వద్ద గల రాందేవ్ బాబా ఉమ్మడి దేవాలయాల కమిటీ చైర్మన్ దశమి సందర్భంగా వేద పండితులతో ఆశీర్వచనాలతో పాటు రాందేవ్ బాబా దేవాలయ కమిటీ సభ్యులు శాలువా వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...రాందేవ్ బాబా కరుణకటాక్షాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ శ్యామ్ గిల్డా ధరంబై జగదీష్ అగర్వాల్,కిషోర్,శర్మజి,ఎడ్లకాడి సూర్యం,సునీల్ భాస్కర్ నరేష్,గోల్కొండ రాజు,లేవీ రాజు,ఉపేందర్,నాని,రాందేవ్ బాబా దేవాలయ వేద పండితులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బీజేపీ కుట్రతోనే కాళేశ్వరంపై సీబీఐ విచారణ





**కాంగ్రెస్ పాలనలో తీవ్రంగా నష్టపోయిన ప్రజలు**

**బీఆర్ఎస్ యువ నాయకుడు కార్తిక్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్02(సూర్యరేఖ)** కాళేశ్వరంపై సీబీఐ విచారణ అనేది ఒక పార్టీ పైన జరుగుతున్న దాడి కాదని,మొత్తంగా తెలంగాణను ఎడారిగా మార్చే విద్రోహ చర్య అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ వాఖ్యానించారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి రైతులకు యూరియా ఇవ్వకుండా మోసం చేస్తూ,కేసీఆర్ పై సిబిఐ కేసు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నరన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్ చౌరస్తాలో మహాధర్నా చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుని మూసివేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనుసైగలో సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును మూసివేయడంతో పాటు కేసీఆర్ హరీశ్ రావుపై కుట్రతోనే సీబీఐ విచారణకు ఆదేశించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుండని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేసి బద్నాం చేస్తుందన్నారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూడు బ్యారేజులు,15 రిజర్వాయర్లు,21 పంప్‌హౌస్‌లు,203 కి.మీ.సొరంగాలు 1531 కి.మీ. గ్రావిటీ కెనాల్,141 టీఎంసీల స్టోరేజ్ సామర్థ్యంతో నిర్మించిన మహత్తర ప్రాజెక్టు అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు రాము యాదవ్,యువజన విభాగం అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్,ఎడ్లకాడి సూర్యం రాజేష్ యాదవ్,ఈర్లపల్లి ప్రవీణ్ ఆపోర్‌రాజు జగదీష్ జీ రాజు,సరికొండ దుర్గేష్ ఈశ్వర్,జె సునీల్ జగన్,చంద్రశేఖర్ రెడ్డి లక్ష్మీ సరితా మహేష్,నరేష్ యాదవ్,అరుణ్ ముదిరాజ్ భూదేవి అరుణ రెడ్డి చిరంజీవి పద్మమ్మ పుష్పమ్మ సుగుణమ్మ వెంకటరమణ,నరేష్ యాదవ్ భాస్కర్ వినోద్ గౌడ్,బిఆర్ఎస్వి మధు చారి శేఖర్ శ్రీకాంత్ నరేష్ వెంకటేష్,ఎం పి రాఘవేందర్ మహేష్ ప్రశాంత్ కుమార్ అశోక్ రాజు శ్రీకాంత్ పోతరాజు రమేష్,అశోక్ కుమార్ నరసింహ మల్లేష్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బీద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మంచిర్యాల,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** బీద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.మంగళవారం మందమర్రి మండలం రామక్రిష్ణపూర్ ఆర్ కేసీఓఏ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అధికారులతో కలిసి 230 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు.అలాగే ఫిషరీస్ వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ...దేశంలో ఎక్కడ లేనివిధంగా సన్న బియ్యం పదకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని,రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి 12 వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుందని తెలిపారు.గత బీఆర్ఎస్ పది ఏండ్ల కాలంలో తెలంగాణలో ఒక్క రేషన్ కార్డు ఒక డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చెయ్యలేదని తెలంగాణ సంపదను దోచుకోవడం,ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు దండుకోవడం ఒక్కటే బిఆర్ఎస్ లక్ష్యమని, కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో చెన్నూరులో రైతుల పంటలు మునిగిపోతే గత బిఆర్ఎస్ నాయకులు ఏనాడు పట్టించుకోలేదని పంటలు మునిగినప్పుడు ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకులు వెళ్ళి పంటలను చూడలేదని,కేవలం కమిషన్ల కోసమే కేసీఆర్ తుమ్మిడి హెట్టి నుండి కాళేశ్వరంకు ప్రాజెక్ట్ ను తరలించారని ఆరోపించారు. ఫర్టిలైజర్ డీలర్లు అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల మందికి ఇండ్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని, రాష్ట్ర ఖజానా ఖాళీ అయ్యిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో ప్రతి ఏటా వర్షాకాలంలో చెన్నూరు ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వరదలతో నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్ట పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు.పదివేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయించి ఆర్ఎఫ్ సిఎల్ రీ ఓపెన్ చేయించామని తెలిపారు. రైతులకు సరిపడ యూరియా అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలని,రెండు పార్టీలు కలసి గల్లిల్లో కాదు ఢిల్లీలో ధర్నా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు,ప్రజలు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ ను ప్రజల నుంచి దూరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర..

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**



**మణికొండ,సెప్టెంబర్02(సూర్యరేఖ)** రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ చూపిన చొరవ మరిపించేందుకు కాంగ్రెస్ పాలకులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.పీసీ ఘోష్ నివేదిక చెల్లదని ప్రతిపక్షాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.ఈ మేరకు మణికొండలోని మర్రి చెట్టు సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ..14 సంవత్సరాల నిరంతర పోరాటంతో స్వరాష్ట్రాన్ని సాధించి,తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు ప్రగతిపథంలో ముందుకు సాగించి,గత 2 సంవత్సరాలుగా ధీటైన ప్రధాన ప్రతిపక్షంగా ముఖ్య పాత్ర వహిస్తున్న భారత రాష్ట సమితి నాయకులపై న్యాయ సమ్మతం కాని,పిసి ఘోష్ ఇచ్చిన నివేదిక చెల్లదన్నారు.ఈ విషయమై సిబిఐ ఎంక్వైరీ వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.

## సత్కరం అందుకున్న ట్రాస్మా రాష్ట్ర ప్రతినిధి బీరప్పగారి గాలయ్య




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం విద్యావిభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన పోటీలు ప్రారంభోత్సవాల్లో నిర్వాహకులు ట్రాస్మా రాష్ట్ర ప్రతినిధి బీరప్పగారి గాలయ్యను శాలువాతో సత్కరించి,జ్ఞాపికను బహుకరించారు.ఈకార్యక్రమంలో విద్యశాఖ అధికారులు వెంకటేశ్వర్లు గుర్రం రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన



**బెల్లంపల్లి,సెప్టెంబర్02(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.తెలంగాణ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు.రైతులకు సమయానికి యూరియా ఎరువు సరఫరా చేయకపోవడం వల్ల పంటలు నష్టపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాజెక్టుల్లో అవినీతి ఆరోపణలపై నిజానిజాలు వెలికితీయడానికి సీబీఐ విచారణ జరిపించాలని నేతలు డిమాండ్ చేశారు. రైతాంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం ఆపాలని,వెంటనే చర్యలు తీసుకోవాలని హితవుపలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్,పట్టణ ప్రధాన కార్యదర్శి రేవల్లి విజయ్, మైనార్టీ నాయకుడు అలీభాయ్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 69వ స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభం..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం విద్యా విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ గోల్కొండ జోన్ అండర్ 14 మరియు 17 బాల,బాలికల కబడ్డీ,ఖో ఖో 2025/26 టోర్నమెంట్ పోటీలు రెడ్ హిల్స్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫుట్ బాల్ గ్రౌండ్ జరిగిన కార్యక్రమాలను డిప్యూటీ ఈఓ బి.వెంకటేశ్వర్లు,ఆర్గనైజేషన్ సెక్రటరీ గుర్రం రాజు,లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పిఈటీఏ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాస్,మాజీ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి.హరికృష్ణ,శ్యామ్ రావు,సారీనా,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా పహిల్వాన్ తాలిం గణేష్ కు సతీష్ బాడ్ల పూజలు



**నాంపల్లి,సెప్టెంబర్02(సూర్యరేఖ)** జియాగూడలో తుల్జా పహిల్వాన్ తాలింలో ఉస్తాద్ జె.రామ్ పహిల్వాన్,సురేష్ పహిల్వాన్,కలియా పహిల్వాన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల హాజరయ్యారు.ఈ సందర్భంగా జియాగూడ 2 బీ,హెచ్,కే కాలనీ బీఆర్ అంబెడ్కర్ వెల్ ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.నర్సింగ్ రావుతో కలిసి పూజలు నిర్వహించి,అన్నదానంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్,ఎన్.రాములు,కే.రాజ్,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ విద్యుత్ షాక్ ఘటనలో గాయపడిన వెంకటరమణను ఆదుకోవాలి..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో గాయపడ్డ వెంకటరమణని ఆదుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం ఉప్పల్ తహసిల్దార్ కార్యాలయంకి వెళ్లి ఆయనను గాయపడ్డ జాబితాలో గాయపడిన వెంకటరమణ పేరును చేర్చాలని ఎమ్మెల్యే అధికారులను కోరడం జరిగింది.ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన అన్నారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.వారికి అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,గంధం నాగేశ్వరరావు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్'ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..

**రూ.1.84 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**
**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,సెప్టెంబర్02(సూర్యరేఖ)** ప్రజల కోసం పనిచేయడానికి నిరంతరం సిద్ధంగా ఉన్నామని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు,బస్తీల్లో సుమారు 1 కోటి 84 లక్షలతో సీవరేజ్,స్టార్మ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ముఖ్యఅతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్,తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. చిల్కానగర్ డివిజన్లో ప్రణాళిక బద్ధంగా దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు.చిల్కానగర్ డివిజన్,ను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.సమస్యలు లేకుండా తగిన పరిష్కార చర్యలు చేపడుతామన్నారు. చిల్కానగర్ డివిజన్ లోని బస్తీవాసుల సమస్యలను గుర్తించామని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు..



**నిజాంపేట,సెప్టెంబర్02(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గొప్ప రాజకీయవేత్త వైయస్ రాజశేఖర్ రెడ్డి,రైతులకు ఉచిత కరెంటు,ఆరోగ్యశ్రీ,108 అంబులెన్స్ వంటి పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు,వై.వెంకటేశం,జిట్టి మారుతి,రవి నాయక్ అంజిరెడ్డి స్వామి గౌడ్ మహేందర్ రెడ్డి,బొమ్మేన శ్రీనివాస్,లింగస్వామి,అబ్దుల్ పాషా తదితరులు ఉన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయూ మండల నూతన కార్యవర్గం ఎన్నిక..



**నిజాంపేట,సెప్టెంబర్02(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం టియుడబ్ల్యూజే ఐజేయు మెదక్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అజ్గర్ ఉపాధ్యక్షులుగా నవీన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా జీడి.చంద్రకాంత్ గౌడ్ కోశాధికారి బండారి సిద్ధ రాములు,సహాయ కార్యదర్శిలుగా బాలరాజ్ శ్రీకాంత్,సలహాదారులుగా భైరవరెడ్డి, భరత్ రెడ్డి,లు ఎన్నుకున్నారు.రానున్న రోజుల్లో జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ముఖ్యంగా పాత్రికేయులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాల విషయంలో అందరికీ న్యాయం చేసే విధంగా ముందుకెళ్తామన్నారు. కార్యవర్గం ఎన్నికపై టీయూడ బ్ల్యూజేఐజేయూ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ డిజి శర్మ,సోషల్ మీడియా మిన్పూర్ శ్రీనివాస్,ఎలక్ట్రానిక్ మీడియా బొంద గులనాగరాజు,లు హర్షం వ్యక్తం చేశారు.

## కాట్రియాల గ్రామంలో శ్రావణ్ కుమార్ అనారోగ్యంతో మృతి..

**పరామర్శించిన యూత్ కాంగ్రెస్ నేత రమేష్ చారి**



**రామాయంపేట,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** కాట్రియాల గ్రామానికి చెందిన కట్ట శ్రావణ్ కుమార్ (25)అనారోగ్యంతో నాలుగు నెలలుగా హైదరాబాద్లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. గతంలోనే తండ్రి మరణించడంతో తల్లి నర్సవ్వ, తమ్ముడు శివతో కలిసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబం తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారు.శ్రావణ్ అనారోగ్యంతో ఆసుపత్రుల్లో ఉన్న నాలుగు నెలల కాలంలో తల్లి అప్పులు చేసి చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది.కుటుంబం పరిస్థితి మరింత దయనీయంగా మారింది.ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కమ్మరి రమేష్ చారి గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.బాధిత కుటుంబానికి సొంతంగా 50 కిలోల బియ్యం అందజేసి,వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కట్ట చంద్రం,కిష్టయ్య,గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొల్ల నరేష్,నవీన్,రాజు,విజయ్, నరేష్,నిఖిల్,కమల్, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## జన సేనాని పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు..




**మందమర్రి,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెన్నూర్ నియోజకవర్గ నాయకులు ఆవులసాగర్ అద్వర్యంలో మంగళవారం పట్టణంలోని కోరేగేట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజల మనిషి,సమాజ శ్రేయోభిలాషి రియల్ హీరో పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.లక్షలాది అభిమానుల గుండెల్లో పవర్ స్టార్ గా అనూహ్యమైన స్థానం సంపాదించు కున్న పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో మరింత రాజకీయంగా ఉన్నత శిఖరాలను సాదించాలని స్వామివారిని వేడుకున్నారు.ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు జనసేన పార్టీ ముందుంటుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో పోటీచేసేందుకు జనసేన సిద్ధం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్యనాయకులు మేకల పవన్ కళ్యాణ్,రోడ్డ శేఖర్,ఆవుల శ్రవణ్,చరణ్,ప్రసాద్, వినయ్,అజయ్ సాయి,అరుణ్,సురేష్ రమేష్, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందించే యూరియాలో 100 బస్తాలు మాయం..

**రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన రైతులు..**




**నిజాంపేట,సెప్టెంబర్02(సూర్యరేఖ)**మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో రైతులకు మంగళవారం 450 యూరియా బస్తాలు గ్రామానికి రావడం జరిగింది.దీంతో నిర్వాహకులు 370 సంచులకి టోకెన్లు అందించారని మిగతా 100 బస్తాలకు అందించలేరని రైతులు ఆందోళనకు దిగి రోడ్డుపై బయటాయించి గణపతి పప్పా మోరియా కావాలయ్య యూరియా అనే నిదానాలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు గురవుతుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,గ్రామానికి 450 యూరియా బస్తాలు వస్తే రైతులకు 370 బస్తాలు పంచారని మిగతా 100 బస్తాలు ఏమైనాయని రైతులు అధికారులను నిలదీశామన్నారు.ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటని,రైతులకు అందాల్సినటువంటి యూరియాను రైతులకు అందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు సంజీవులు,ప్రణయ్,సుదర్శనం,బాబు,రాజు, తదితరులు ఉన్నారు

# మెదక్ పోలీస్ కార్యాలయంలో వినాయక పూజలు

## ఎస్పీ డీ.వి.శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు..

## నిమజ్జన శాంతిభద్రతలకు పటిష్ట ఏర్పాట్లు ఎస్పీ..





**రామాయంపేట,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళ వారం జిల్లా ఎస్పీ డీ.వి.శ్రీనివాసరావు, కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం చవితి సందర్భంగా పోలీస్ కార్యాలయంలో గణపతి ప్రతిష్టాపన చేసి సిబ్బందితో కలిసి ఉత్సాహంగా పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగు తోందని అధికారులు తెలిపారు.ఎస్పీ కుటుంబ సభ్యులతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి జిల్లా ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాల ని ప్రార్థించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి ఐక్యత అంకితభావం శాంతి-సౌభ్రాతృత్వానికి ప్రతీక.జిల్లా ప్రజలందరికీ ఈ పండుగ శుభములు కలగాలని కోరుకున్నానని తెలిపారు.వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీసులు శాంతిభద్రతల కోసం పటిష్ట ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు.

# గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, సెప్టెంబర్ 02 (సూర్యరేఖ)** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నిర్వహించిన అన్నదాన,నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా అన్నపూర్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అచ్చుగొని దినేష్ గౌడ్ టీం మల్లాపూర్ ఓల్డ్ విలేజ్ దంతూరి సుమంత్ రాజ్ గౌడ్ టీం,భవానినగర్ కాలనీ మేకల శివకుమార్ టీం,చండీయానగర్, సంఘాని వీర్రాజు టీం, నాగలక్ష్మినగర్,మల్లాపూర్ శివాజీ సోల్జర్స్ టిల్లు ముదిరాజ్ టీం, లక్ష్మినగర్ చిరంజీవి లడ్డు టీం,ఓల్డ్ మీర్పేట్, కేఎల్. రెడ్డినగర్,గొంటి గాంధీ టీం,నాగలక్ష్మి నగర్ మీనానగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్,బన్నీ ముదిరాజ్ టీం,నాగలక్ష్మినగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గణేష్ రూట్ మార్గాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట,సెప్టెంబర్02(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మక్తల్ లో పర్యటించారు. ముందుగా ఆజాద్ నగర్,యాదవ్ నగర్,గాంధీనగర్ ఏరియాలో ఏర్పాటు చేసిన గణపతులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి,అనంతరం గణేష్ మండప నిర్వాహకులకు భద్రతపరమైన సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని మండపం దగ్గర ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,డీజేలకు అనుమతి లేదని అందరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ తెలిపారు. అనంతరం గణేష్ శోభయాత్ర రూట్ మార్గాన్ని పరిశీలించారు.గణేష్ వెళ్లే రూట్ మార్గంలో కరెంట్, కేబులు వైర్లు లేకుండా చూడాలని సూచించారు. వాహనాలు రోడ్డుపై వెళ్లడానికి మార్గాన్ని క్లియర్ గా ఉంచుకోవాలని,ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు.ప్రార్థన మందిరాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.రోడ్డుపై గుంతలు ఉన్న దగ్గర ప్యాచ్ వర్క్ చేయించాలని చెప్పారు.అనంతరం వినాయక విగ్రహాలు నిమజ్జనంచేసే మినీ ట్యాంక్ బండ్ ను ఎస్పీ పరిశీలించారు.ట్యాంక్ బండ్ పరిసరాలను క్లీన్ గా ఉంచాలని,ట్యాంక్ బండ్ దగ్గర బారికెట్స్ ఏర్పాటు తోపాటు గణేష్ విగ్రహాలు వేయడానికి క్రేన్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్పీ. మాట్లాడుతూ. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మిలాద్ ఉన్ నబీ పండగ రెండు ఒకేసారి రావడం వల్ల ప్రజలంత శాంతియుతంగా కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవాలని,మత సామరస్యాన్ని చాటాలని తెలిపారు.జిల్లా పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండ పూర్తి స్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.గణేష్ మండపాలకు జియోటాగ్ చేయడం జరుగుతుందని ఏక్కడ ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అలాగే మండల పరిధిలో ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే సంబంధిత లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని,వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పండుగల సందర్భంగా ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.ఎస్పీతో పాటు సీఐ రామ్ లాల్,ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి,ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# చదువులో ఆదర్శంగా..క్రీడల్లో అద్భుతంగా





**మందమర్రి,సెప్టెంబర్02(సూర్యరేఖ)** చదువే కాదు ఆటల్లోనూ తమ అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుతంగా రాణిస్తున్నారు. స్థానిక ఆదర్శ(మోడల్) పాఠశాల విద్యార్థులు,డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ఆదర్శపాఠశాల విద్యార్థులు పాల్గొని తమ సత్తాను చాటి పతకాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచిన సబ్ జూనియర్ కేటగిరి కటాఫ్ విభాగంలో 6వ తరగతికి చెందిన విద్యార్థులు అభిగ్న వెండి పతకం,అనన్య కాంస్య పతకాలు సాధించారని విద్యార్థుల వివరాలు వెల్లడించారు.గురువుల ప్రోత్సాహంతో విద్యతో పాటు క్రీడల్లో అద్భుతంగా రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పతకాలు సాధించి పాఠశాలకు కీర్తి తెచ్చిన విద్యార్థులను కోచ్ శ్రీనివాస్ ను ప్రిన్సిపాల్,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు..




**నిజాంపేట,సెప్టెంబర్02(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం మండలస్థాయి క్రీడా పోటీలను స్థానిక ఎస్ఐ రాజేష్,ఎంఈఓ యాదగిరి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.ఈ క్రీడా పోటీల్లో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలకు సంబంధించి ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారని,ఇందులో గెలుపొందిన వారు జిల్లా క్రీడా పోటీలో పాల్గొంటారని తెలిపారు.విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## అపర భగీరథుడు.డాక్టర్ వైఎస్ఆర్

కైలాస్ శ్రీనివాస్ రావు



**కామారెడ్డి,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనతరం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు మాట్లాడుతూ..డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజురియం బర్స్మెంట్ ద్వారా విద్యార్థులకు ఎన్నో ఉన్నత చదువులను అందించిన గొప్ప నాయకుడని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్ పేద ప్రజలు చికిత్స చేయించుకునేలా రూపొందించడం జరిగినది.అలాగే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కామారెడ్డి నియోజకవర్గ రైతుల కష్టాలను తీర్చాలని ప్రయత్నం చేశారన్నారు.రైతు రుణమాఫీ కూడా చేయడం జరిగింది.అదేవిధంగా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో సౌకర్యాలు కల్పించిన గొప్ప నాయకుడని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్ శ్రీకారంగుల అశోక్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్ కన్నయ్య రవీందర్ గౌడ్,గణేష్,తేజపు ప్రసాద్,ప్రసన్న,భుఖ్య రాజు,జమీల్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజుద్దీన్,పడిహార్ కిరణ్,రవిఎజాజ్,తాహెర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల జీవనోపాధి కాపాడేందుకు ప్రభుత్వం కృషి..

కార్మిక,గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల,సెప్టెంబర్02(సూర్యరేఖ)** రైతుల జీవనోపాధి కాపాడేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని కార్మిక,గనులశాఖ మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,తో కలిసి వరదకు గురైన పంటలను పరిశీలించారు.వర్షానికి సైతం లెక్కచేయకుండా, వర్షంలో తడుస్తూ పొలాల్లోకి వెళ్లి పంట నష్టాన్ని పరిశీలించారు. అనంతరం నష్టపోయిన రైతులను మంత్రి పరామర్శించి,రైతుల సమస్యలను శ్రద్ధగా విని వారి బాధను పంచుకున్నారు.పంట నష్టాలపై తక్షణ నివేదిక సిద్ధం చేసి,రైతులకు సహాయం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.పరిహారం విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన సహాయం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.రైతు బంధు,రైతు భీమా వంటి పథకాలు కష్టకాలంలో అండగా ఉంటాయని గుర్తుచేశారు.ప్రభుత్వం రైతుల పక్షాన ఎప్పటికీ నిలుస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు.అన్నారం రైతుల పంట నష్టంపై తక్షణ చర్యలు తీసుకుంటానని మంత్రి వివేక్ వెంకటస్వామి రైతులకు భరోసా ఇచ్చారు.

# ఆర్ పిఐ (అథవాలే) పార్టీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల నియామకం





**నియామక పత్రాలను అందజేసిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్**

**మందమర్రి,సెప్టెంబర్02(సూర్యరేఖ)** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే)పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా మందమర్రి పట్టణానికి చెందిన ఎండి. రహమత్ ఖాన్,జిల్లా కార్యదర్శిగా కాసిపేట మండలం కోమటి చేనుకు చెందిన దర్శనాల వెంకటస్వామి,లు నియామకం అయ్యారు. సోమ వారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యనా యకుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్య క్షుడు తుంగపిండి రమేష్ వారికి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా నాయకత్వం స్థానిక సమస్య లపై పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడాలని వారికి సూచించారు. స్థానిక సమస్యలు పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జిల్లాలోని ప్రతి మండలం గ్రామాలలో కమిటీలు వేసి జరగబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేసేం దుకు నాయకులను సిద్ధం చేయాలని సూచించా రు.ఈ సందర్భంగా ఎండి రహమత్ ఖాన్ మాట్లాడుతూ...మాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ పిండి రమేష్,కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అధిష్టానం పిలుపుమేరకు నాయకులను కార్యకర్తలను సమాయత్తం చేసి ప్రజల సమస్యలపై జిల్లా నియోజకవర్గం మండల, గ్రామ స్థాయిలో అలుపెరుగని పోరాటాలతో శక్తివంచన లేకుండా అహర్నిశలు పార్టీకోసం కష్టపడి,పార్టీకి కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇన్చార్జి పులిపాక శ్రీనివాస్,జిల్లా నాయకులు ఎండి.యాకూబ్ చంద్రగిరి చక్రపాణి,దుర్గం సతీష్,కన్నూరి కృష్ణ, రాధారపు శంకర్,భారతపు తిరుపతి,ఎండి యాకూబ్,లక్కాకుల శ్రీనివాస్ పులిపాక శ్రీనివాస్, మామిడిపల్లి ప్రకాష్ చక్రపాణి,కన్నూరి కృష్ణ,దుర్గం సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజు



**కామారెడ్డి,సెప్టెంబర్02(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా యెల్లారెడ్డి నియోజకవర్గంలోని సదశివానగర్ మండలంలోని ధర్మారావుపేట గ్రామాలలో అకాల వర్షం వల్ల దెబ్బతిన్న పంట పొలాలను జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులుతో పాటు సదశివానగర్ మండల నాయకుల బృందం పంట నష్టంను పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగినది.ఈ సందర్భంగా నీలం రాజులు,జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడడం జరిగింది.రైతులకు వంట నష్టంను ఎకరాకు రూ.50 వేల చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలని,భారతీయ జనతా పార్టీ తరపున ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని ఈ సందర్భంగా అన్నారు.కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకంను ఈ రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన రైతులు పెద్ద మొత్తంలో నష్టపోవడం జరిగిందని తెలిపారు.ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఈ జిల్లాలో రైతులకు మరియు కౌలు రైతుల వద్దకు వ్యవసాయ అధికారులను పంపించి జిల్లాలో నష్టపోయిన పంట నష్టాన్ని రైతు వారిగా అంచనా వేసి ఈ ప్రభుత్వానికి నివేదిక అందించాలని,అలాగే నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు మహిపాల్ యాదవ్,జిల్లా నాయకులు గంగారెడ్డి, సాయిలు మండలం నాయకులు జైపాల్ రెడ్డి,కిషన్, అనిల్ రెడ్డి, సత్యంరడ్డి,సుదర్శన్ రెడ్డి,గంగన్న రమేష్ రెడ్డి,కటిక రమేష్,అవినాష్,తదితరులు పాల్గొన్నారు

# న్యాయం గెలిచింది.. కాంగ్రెస్ కుట్ర బట్టబయలైంది




**కాళేశ్వరం విషయంలో రేవంత్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది..**
**పద్మా దేవేందర్ రెడ్డి**
**ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్ పార్టీ క్రమశిక్షణలో భాగమే..**

**రామాయంపేట,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు న్యాయస్థానం ఎదుట విఫలమయ్యాయని, కేసీఆర్ మాజీ మంత్రివర్యులు హరీశ్ రావు,లు నిప్పులా నిలబడి తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడతారని బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ..."ఘోష్ కమిటీ రిపోర్టు కాంగ్రెస్ కుట్రలతో నిండి ఉంది.దానిని హైకోర్టు తప్పుపట్టింది. కాబట్టి కేసీఆర్ హరీశ్ రావుపై ఎటువంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది.ఇది న్యాయం గెలిచిన ఘడియ" అని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌తో చేతులు కలిపి,మేడిగడ్డను సాకుగా చూపించి, తెలంగాణను ఎడారి చేయాలని చూస్తోందని ఆరోపించారు."కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అన్ని అనుమతులు తీసుకున్నాం..వాటిని కేసీఆర్,హరీశ్ రావు ఘోష్ కమిటీ ముందు సాక్ష్యాలతో నిరూపించారు.కానీ ఆ రిపోర్టు కాంగ్రెస్ ఆలోచనల కు అనుగుణంగా వచ్చి న్యాయం లేకుండా ఉందని కోర్టే చెప్పిందని పద్మా తెలిపారు.కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా సీబీఐకి ఫిర్యాదు చేసినా,కేంద్రానికి ఫిర్యాదు చేసినా కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం కట్టిన కాళేశ్వరం ఒక యజ్ఞంలా నిలిచి ఉంటుంది. ఆయనను బద్నాం చేయాలన్న ప్రయత్నం విఫలమవుతుందని వ్యాఖ్యానించారు.

**కవిత సస్పెన్షన్‌పై స్పందన..**

ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్ గురించి మాట్లాడుతూ.. పద్మా దేవేందర్ రెడ్డి అంతర్గతంగా చర్చించాల్సిన విషయాలను బహిరంగంగా లేఖ రూపంలో పెట్టడం పార్టీ క్రమశిక్షణకు విరుద్ధం.అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆమె పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటంతో,కేసీఆర్ తన బిడ్డ అని కూడా చూడకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.పార్టీ క్రమశిక్షణకు ఎవరైనా లోబడకపోతే ఇలాంటి చర్యలు తప్పవని తెలిపారు.కెసిఆర్ 25 సంవత్సరాలుగా పార్టీని పోషించి,తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టారని,ఆయన లక్ష్యాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అండగా ఉంటాయని చెప్పారు.ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జునగౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కో-కన్వీనర్లు కృష్ణగౌడ్,లింగారెడ్డి,వెల్లి ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి,న్యాయవాది జీవన్ రావు,నాయకులు నాగేష్,రవి,వేణు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..

**ఉప్పల్ తహసిల్దార్,కు వినతి పత్రం అందజేసిన మలిదశ ఉద్యమకారులు**




**ఉప్పల్,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** తెలంగాణ మలిదశ ఉద్యమకారులుగా గుర్తించి సంబంధిత ఐడి కార్డులు మంజూరు చేయాలని మంగళవారం ఉప్పల్ తహసిల్దార్ వాణిరెడ్డికి మలిదశ ఉద్యమకారులు వినతిపత్రం అందజేశారు. ఉద్యమకారులు సకినాల ప్రసాద్ నేత,కుర్ర కృష్ణ నాయక్ చిలకపాటి పవన్ కుమార్,దేశభక్తిని, గోపీచందర్ తదితరులు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకంలో భాగంగా 250 చదరపు గజాల ఇంటి స్థలం ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పథకాలలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ప్రాధాన్యత నివ్వాలని వారు ప్రభుత్వానికి విన్నవించారు.

## మల్లాపూర్ డివిజన్ లోని ఓపెన్ నాలాల శుద్ధి..


**డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**



**ఉప్పల్,సెప్టెంబర్02(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ లో ఓపెన్ నాలాలో వరద నీరు వచ్చిన ప్రతిసారి మట్టితో నిండిపోవడంతో నీరంతా ఇళ్లల్లోకి చేరుతుండడం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సమస్యను మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయికిరణ్ గౌడ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు.స్పందించిన ఆయన మున్సిపల్ అధికారులతో మాట్లాడి నాలాలను శుద్ధి చేయించారు.ఈ సందర్భంగా కప్పర సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ...సమస్యను అధికారులు దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు..

**బీసీలతో మోసాపూర్త రాజకీయం..**
**కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ముదిరాజులను ఏగ్రూపులో చేర్చాలి..**
**రాష్ట్రంలో 80 లక్షల ముదిరాజులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్..**
**ముదిరాజులకు ప్రత్యేకంగా ఏడు శాతం రిజర్వేషన్ ఇవ్వాలి..**
**అన్యాయం చేస్తే కాంగ్రెస్ మట్టిలో కలుస్తుంది..**
**రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు రాగి రాములు..**



**రామాయంపేట, సెప్టెంబర్ 02 (సూర్యరేఖ)** రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల తీర్మానంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీసీలతో మోసపూరిత రాజకీయాలు ఆడుతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ నాయకులు రాగి రాములు మండిపడ్డారు. బీసీ జనాభా రాష్ట్రంలో 56శాతం ఉన్నప్పటికీ వారికి న్యాయం చేయాలనే ఆలోచన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీలో తీర్మానం ఆర్డినెన్స్ తర్వాత జీవో అనే పేరుతో రోజుకో నాటకం ఆడుతూ బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజమైన బీసీల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని మండిపడిన బీజేపీ నేతలు, "కామారెడ్డి డిక్లరేషన్ లో ముదిరాజులను బీసీ డి నుండి బీసీ ఏకు మార్చుతామని మీరు మాటిచ్చారు.కానీ ఆ వాగ్దానాన్ని విస్మరించడం ముదిరాజులతో ఘోర మోసం చేయడమే"అని ఆరోపించారు. రాష్ట్రంలో 60 70 లక్షల మంది ముదిరాజులు ఉన్నారని గుర్తుచేసిన బీజేపీ నాయకులు,కేవలం ముదిరాజులకు ప్రత్యేకంగా 7 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. "ముదిరాజుల డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మట్టిలో కలిసిపోతుంది.ముదిరాజ్ సమాజం బీసీలతో ఏకం అయ్యి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తుంది" అని హెచ్చరించారు.42 శాతం బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేసి,ముదిరాజులను బీసీ డి నుండి బీసీ ఏకు మార్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్రస్థాయి నిరసన బాట పట్టింది.

# కాంగ్రెస్,బీజేపీ కుట్రతోనే కాళేశ్వరంపై సీబీఐ విచారణ






**పీసీ ఘోష్ కమిషన్ తప్పుడు నివేదికను నిరసిస్తూ ఉప్పల్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధర్నా..**

**ఉప్పల్,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)**కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికను సమర్పించిన పీసీ ఘోష్ కమిషన్ తప్పుడు నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించిందని,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిబిఐ అక్రమ కేసును అప్పగించడాన్ని నిరసిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ రింగ్ రోడ్డుపై బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదిక తప్పుల తడకగా రూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టారని,నివేదికపై పూర్తిగా చర్చించకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీబీఐ ఎంక్వైరీ కోరడం రాజకీయ కుట్రలో భాగమన్నారు. కావాలనే బీజేపీ,కాంగ్రెస్ ఏకమై బీఆర్ఎస్ పై పథకం ప్రకారం దాడి చేస్తున్నారని కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదిక రూపొందించిన పీసీ ఘోష్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరించారని అన్నారు.కాంగ్రెస్ అంటేనే మోసమని,అసమర్థ పాలనలో కాళేశ్వరం పైన కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజ్ లు,15 రిజర్వాయర్లు, 21పంప్ హౌస్ లు,203కిలోమీటర్ల సొరంగం 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్,141 టీఎంసీల స్టోరేజ్ ఇంత పెద్ద ప్రాజెక్టులో ఒక్క బ్యారేజీలోని 3పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్ట్ పోయినట్టా.? అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకి తీసుకెళ్లే కుట్ర జరుగుతుందని కాళేశ్వరాన్ని సిబిఐకి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమే అని అన్నారు.అక్కడేమో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే – ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి చిలుకనగర్ కార్పొరేటర్ బన్నాల గీత,హెచ్ బికాలనీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ నాచారం కార్పొరేటర్ దేవేందర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సాయిజన్ శేఖర్,గంధం నాగేశ్వరరావు మైపాల్ రెడ్డి,పిల్లి నాగరాజు,అన్య బాలకృష్ణ,జెట్టా కిషోర్,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావులతోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.





**నారాయణపేట,సెప్టెంబర్02(సూర్యరేఖ)** ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఆర్అండ్ బి,పంచాయతీ రాజ్,నీటిపారుదల శాఖకు సంబంధించిన బీటీ మట్టి రోడ్లను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ పరిశీలించారు. ముందుగా జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్డిఓ ఆఫీస్,పాత బస్టాండ్ మీదుగా పళ్ళ బ్రిడ్జ్,ఎంబీ చర్చి ఆర్అండ్ బీ రోడ్డును చూశారు.అటు నుంచి ఎక్లాస్ పూర్ మార్గంలోని లోకపల్లి లక్ష్మమ్మగుడికి వెళ్ళే మట్టి రోడ్డును పరిశీలించారు.ఇటివలే లోకపల్లి లక్ష్మమ్మ జాతరకు ముందు ఆ రహదారిని మట్టి వేసి చదును చేయగ వారం క్రితం కురిసిన వర్షాలకు ఆమట్టి రహదారి కొంచెం దెబ్బతిన్నదని,పై నుంచి వచ్చే వాన నీరు రహదారిపైకి చేరకుండ చిన్న కల్వర్టు మాదిరిగా పైపులు వేయాలంటే రహదారిపక్కన ఉన్న వెంచర్ యజమాని నిరాకరిస్తున్నాడని పీఆర్ ఈఈ హీర్యా నాయక్ కలెక్టర్,కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. జాతరకు ఎంత మంది భక్తులు వస్తారని ప్రశ్నించగా దాదాపు 50 నుంచి 60 వేల మంది వస్తారని లోకపల్లి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఇటీవలే జాతర జరిగిందని వారు చెప్పారు.అనంతరం కలెక్టర్ ఊట్కూరు మండలం వల్లంపల్లి గ్రామానికి వెళ్లేమట్టి రహదారిని పరిశీలించారు. వర్షం వస్తే ఆరహదారి చిత్తడిగ మారుతుందని తాత్కాలిక మరమ్మతు పనులు చేస్తామని పంచాయతీ రాజ్ అధికారులు తెలపగా, ఇంతకు ముందు ఆరహదారి మరమ్మతులకు ఎన్ని నిధులుమంజూరు అయ్యాయి? ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయి అనే వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. చివరగా పట్టణంలోని యాదగిరి రోడ్డు మార్గంలో గల కొత్త కాలనీకి వెళ్ళే దారిలో ఉన్నలో లెవల్ క ల్వర్టును కలెక్టర్ పరిశీలించారు.ఇటీ వలే ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వాన నీరు కల్వర్టుపైకి చేరి రాకపోకలు నిలిచి పోయాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికారెడ్డి చొరవతో అవతలి వైపు నుంచి తాత్కాలిక దారిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కాలనీ వాసులు కలెక్టర్ కు తెలిపారు.అయితే కల్వర్టు కింద నుంచి వాన నీరు ముందుకు పోకుండా ప్లాస్టిక్ వ్యర్థాలు ముళ్ళ పొదలు ఉన్నాయని వాటినితొలగింపజేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.కల్వర్టు ఎత్తు పెంచి నిర్మించేందుకు ప్రతి పాదిస్తామని కాలనీ వాసులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు.అనంతరం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ ఆర్ అండ్ బి,పంచాయతీ రాజ్,నీటిపారుదల శాఖ అధికారులతో విపత్తు నిర్వహణ నిధుల వినియోగంపై కలెక్టర్ చర్చించారు.విపత్తు నిర్వహణని ధులకు సంబంధించి రోడ్లు కల్వర్టులు తెగిన చెరువులు,కుంటల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి ఈ.ఈ.వెంకటరమణ,డీ.ఈ రాములు, నీటిపారుదలశాఖ ఈఈ బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ కమిషనర్ నర్సయ్య,పి.ఆర్.ఆర్ అండ్ బిఏఈలు పాల్గొన్నారు.

## ఉప్పల్,చిలుకానగర్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ సెప్టెంబర్ 02(సూర్యరేఖ)**గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉప్పల్,చిలకనగర్ డివిజన్లో ఏర్పాటు చేసినా గణనాధులను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విఘ్నాలను తొలగించే ఆవిఘ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయుఆరోగ్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. చిలుకానగర్ ఉప్పల్ డివిజన్లో ఎస్సీ సెల్ నాయకులు లింగంపల్లి రామకృష్ణ నివాసం,ఉప్పల్ శాంతినగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం,ఉప్పల్ సత్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్,కిషోర్,బుత్కూరి మదన్ గౌడ్ ఏర్పాటు చేసిన వినాయక మండపం బీరపగడ్డ లోన్నారి నరేంద్ర,మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో,ఉప్పల్ ఇందిరానగర్ గౌతమ్ ఏర్పాటు చేసిన వినాయక మండపం,ఉప్పల్ ఇందిరానగర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఉప్పల్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ డివిజన్లో ఏర్పాటు చేసినా గణనాధులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఉప్పల్ డివిజన్ లో కురుమనగర్,ఉప్పల్ హిల్స్,లక్ష్మీనర్సింహకాలనీ, న్యూశాంతినగర్ లో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు, పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు..



**కామారెడ్డి,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి గుండా సంతోష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 52 మంది జనసేన కార్యకర్తలు రక్తదానం చేశారు. గోల్ హనుమాన్ దేవాలయంలో పవన్ కళ్యాణ్ పేరిట అర్చన ప్రత్యేక అభిషేకాలు చేశారు.అనంతరం స్నేహ సొసైటీలో 1500 మంది పిల్లలకు అన్నదానం చేశారు.జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.బోధన్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు.బాన్సువాడ పట్టణంలో మొక్కలు నాటి అభిమానాన్ని చాటుకున్నారు.ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోగులకు పాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రామ్ చరణ్, యువత జిల్లా అధ్యక్షులు నవీన్,జనసేన పార్టీ నాయకులు షాదుల్లా శ్రీనివాస్,గోపి,రవి,అజయ్ తోపాటు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మల్లేష్ పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

**ముక్తాపూర్ లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ..**
**నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**






**నాగల్ గిద్ద,సెప్టెంబర్ 02 (సూర్యరేఖ)** అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో నూతనంగా రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ప్రభుత్వం లో రేషన్ కార్డులు అరులైన వారికి అందలేదన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తున్నమన్నారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శివకృష్ణ, ఎంపీడీవో మహేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు,మాజీ సర్పంచ్ సంజు పటేల్,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలి

మేకల మధుసూదన్ రెడ్డి

**ఉప్పల్,సెప్టెంబర్ 02 (సూర్యరేఖ)** గణనాధుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని పలు బస్తీలలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ హెచ్ఎండిఏ లేఔట్ లో మేకల మధుసూదన్ రెడ్డి,ఓల్డ్ రామంతాపూర్, హబ్సిగూడ గిరిజన బస్తీ కిషన్ నాయక్,జేఎస్ఎన్ కాలనీ వేణుగోపాల్ రెడ్డి,ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే





వారికి విఘ్నాలను తొలగిస్తాడని అన్నారు. డివిజన్ ప్రజలు ఆనందంగా గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని మండప నిర్వహకులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, తవిడబోయిన గిరిబాబు రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,సుర్వి మురళి గౌడ్,ఎబ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ,పబ్బోజు బిక్షపతిచారి విశ్వకర్మ,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

**ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి రవాణా జరగాలి..**
**సింగరేణి అన్ని ఏరియాల్లో పొదుపు చర్యలు పాటించాలి..**
**సింగరేణి సీ ఎండీ ఎన్.బలరామ్**

**మందమర్రి,సెప్టెంబర్02(సూర్యరేఖ)**బొగ్గు రంగంలో పోటీని ఎదుర్కోవడానికి వీలుగా ప్రతీ ఒక్క ఉద్యోగి తమ వంతు బాధ్యతగా సమన్వయంతో పనిచేసి బొగ్గు నాణ్యత పెంపుదలకు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి కృషి చేయాలని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు.మంగళవారం సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో నిర్వహించిన బొగ్గు ఉత్పత్తి,నూతన ప్రాజెక్టుల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యంగా అన్ని ఏరియాల్లోనూ అనవసర దుబారాను నివారించి పొదుపు పాటించేలా ఏరియాల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో అన్ని విభాగాలు,అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని,ఇందులో అలసత్వాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ ఏడాది కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉత్పత్తికి విఘాతం కలిగిందని,జరిగిన నష్టాన్ని పూడ్చుకుని,ప్రస్తుత



లక్ష్యాలను సాధించడానికి ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి,2.10 లక్షల బొగ్గు రవాణా సాధించాలని లక్ష్యం నిర్దేశించారు. రోజుకు 12.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు.వర్షాకాలం ఓపెన్ కాస్టు గనుల ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో భూగర్భ గనుల్లో ఉత్పత్తిని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. యంత్రాల వినియోగాన్ని పెంచాలని,ప్రతీ ఒక్క ఉద్యోగికి కేటాయించిన 8 గంటల షిఫ్ట్ సమయాన్ని కంపెనీ ఉత్పాదకతకు వినియోగించేలా చూడాలన్నారు. కొత్త ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణ విషయంలోనూ ఎస్టేట్స్ విభాగం అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని రికార్డులను ఆన్లైన్ చేయాలన్నారు.ఈ ఏడాది ప్రారంభించనున్న కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అనుమతులు వెంటనే సాధించాలన్నారు. కొత్తగూడెంలో వీకే కోల్ మైన్ ఇల్లందులో జేకే ఓసి గనులను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ఏడాది ప్రారంభించదలచుకున్న మూడు గనుల వల్ల 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని,అలాగే వచ్చే ఏడాది ప్రారంభించాలనుకుంటు న్న గనుల వల్ల మరో 10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుంద న్నారు.ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటి అనుమతుల పురోగతిపై రోజు వారీగా సమీక్ష నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ కెవెంక టేశ్వర్లు,గౌతమ్ పొట్రు,ఎం. తిరుమలరావు,ఈడీ కోల్ మూమ్మెంట్ బి.వెంకన్న, జీఎం( కోఆర్డినేషన్ మార్కెటింగ్) టి.శ్రీనివాస్, జీఎం(సీపీపీ) ఎ.మనో హర్ కార్పోరేట్ జీఎంలు,అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ కబ్జాల చెర నుండి ప్రభుత్వ భూములను కాపాడాలి

**స్థానిక ఎమ్మెల్యే,ఎంపీలు ప్రభుత్వ భూములపై దృష్టి సారించాలి..**
**ప్రభుత్వ భూములను పేదలకు కేటాయించాలి..**
**బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్**

**మంచిర్యాల,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)**ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ కబ్జాల నుంచి కాపాడాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాదసి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ భూములతో పాటు చెరువులు కుంటలు,ఇరిగేషన్ కాలువలు కూడా కబ్జాకు గురవుతున్నాయన్నారు. లక్షెట్టిపేట మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని మోదెల శివారులోని సర్వే నెంబర్ 59/అ లోని ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపించారు. అదే విధంగా బోట్లకుంట,మంగలి కుంట,చాకలి కుంట చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని వివరించారు.బోట్లకుంటలోని ఇందిరమ్మ గద్దె ఏమైందని ప్రశ్నించారు.ఈ ప్రాంతంలోని కెనాల్ ఆ పరిసర ప్రాంత ప్రభుత్వ భూమి,చెరువు మత్తడి కబ్జాకు గురైనట్టు వెల్లడించారు. మున్సిపాలిటీ, మండలంలోని పలు చెరువులకు ఎఫ్ టీఎల్ బఫర్ జోన్ హద్దులను నిర్ధారించాలన్నారు.ఈ కబ్జాలపై రెవెన్యూ మున్సిపల్,ఇరిగేషన్ అధికారులు చూసిచూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో తెలపాలని ప్రశ్నించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణలు ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్థలం ఉంటేనే ప్రజల కోసం పలు కార్యాలయాలను నిర్మించవచ్చన్నారు.అనంతరం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలకు హద్దులు లేకుండా పోతున్నాయని, ఇప్పటికే మందమర్రి మండలంలో కూడ ఇదే విధంగా కబ్జాలు జరిగితే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి పలు ప్రభుత్వ భూములను కాపాడినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ప్రభుత్వ నిషేదిత భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ పేర్ల తో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిషేధిత జాబితాలోని భూములను ఎలా రిజిస్ట్రేషన్ చేస్తున్నారో ఆయా శాఖల అధికారులకే తెలియాలన్నారు. నాలా కన్వర్షన్ లేకుండా రిజిస్ట్రేషన్ లు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు గండి కొడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీతో పలు గ్రామాల్లో వెంచర్లు వేసి చుట్టూ పక్కల ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేస్తున్నట్లు తెలిపారు. సరైన అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను విక్రయిస్తున్న కూడా అధికారులు మామూలుగా తీసుకుంటున్న నేపథ్యంలో త్వరలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు కూడా చేపడతామని హెచ్చరించారు. రెవెన్యూ మున్సిపల్, ఇరిగేషన్,రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై తమ వైఖరి మార్చుకోవాలన్నారు.ఇప్పటికైన ప్రభుత్వ భూములను కాపాడి వాటికి హద్దులను నిర్ణయించి, ఆ స్థలాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు నియోజకవర్గ అధ్యక్షుడు మోత్కూరి నారాయణ గౌడ్,బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ఆదుకోవాలి..



**నాగల్ గిద్ద,సెప్టెంబర్02(సూర్యరేఖ)** ముక్టపూర్ గ్రామ శివారులో నష్టపోయిన పంట పొలాలను సిపిఎం పార్టీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శ వర్గ సభ్యులు ఎం.నర్సింలు మాట్లాడుతూ...గత 15 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పత్తి చెళ్ళల్లో నీళ్ళు నిలవడంతో పత్తి పంట పడైపోవడంతో రైతులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టా పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,ఎకరానికి రూ.50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని సిపియం పార్టీ డిమాండ్ చేసింది.పరిశీలించిన వారిలో సిపిఎం పార్టీ నారాయణఖేడ్ కార్యదర్శి రమేష్ గణపతి శ్రీనివాస్,రాము తదితరులు పాల్గొన్నారు

## బెల్లంపల్లి సింగరేణి షాపుల నుంచి కీరాయి వసూల్..



**బెల్లంపల్లి,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)**ఆదాయం పెంచేందుకు బెల్లంపల్లిలోని బజార్ ఏరియాలో సింగరేణికి సంబంధించిన షాపుల నుంచి కీరాయి వసూలు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ తెలిపారు. దుకాణదారులతో సమావేశమై మాట్లాడుతూ...ప్రభుత్వానికి సింగరేణికి సంబంధించిన స్థలాలను న్యాయపరమైన విధానంలో వినియోగించుకునే క్రమంలో ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి షాపుల నుంచి వసూలయ్యే కీరాయిలు మున్సిపల్ ఆదాయాన్ని పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రభుత్వం సింగరేణికి సంబంధించిన స్థలాలను న్యాయబద్ధంగా కాపాడుతూ,ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటోందని రమేష్ వివరించారు.వ్యాపారులకు పట్టాలు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ,అందులో పారదర్శకతతో పాటు సమానత్వం పాటిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.వ్యాపారులు కూడా పట్టాలను న్యాయంగా ఉపయోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా,వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు ఎలాంటి అనుమానాలు లేకుండా పారదర్శకంగా ప్రతి నిర్ణయం తీసుకోవడమే తన ప్రధాన లక్ష్యమని రమేష్ వివరించారు.

## ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద లలిత సహస్ర నామ పారాయణం..





**ఉప్పల్, సెప్టెంబర్02 (సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఘనంగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు జరుగుతున్నాయి. గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద సోమవారం రాత్రి కాలనీ మహిళలతో లలితా సహస్రనామ పారాయణం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పూజా కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.తదుపరి గణపతి మండపం వద్ద కాలనీవాసులు పిల్లల ఆటలు,పెద్దల భక్తి పాటలతో ఆనందంగా గడపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీవాసులు మహిళలు,యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# బాధితుల కన్నీళ్లలో వెలుగునిచ్చిన లయన్స్ క్లబ్





**రామాయంపేట,సెప్టెంబర్02(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఇటీవలి భారీ వర్షాలు కురవడంతో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.వర్షపు నీరు ఇళ్లలోకి చేరిపోవడంతో బట్టలు గృహోపకరణాలు,ఆహార ధాన్యాలు పాడైపోయాయి."ఇంకా రెండు రోజులు ఇలా ఉంటే మా పిల్లలకు ఆహారం పెట్టలేకపోతాం" అనే స్థితి వచ్చింది.అలాంటి కష్టకాలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ముందుకొచ్చి బాధితులకు నిత్యావసర సరుకులు ఆహారపదార్థాలు అందజేసి అండగా నిలిచింది.

**బాధితుల వేదన సాయం పట్ల ఆనందం..**

సాయంసమయంలో కిట్లు అందుకున్న బాధితురాలు మాట్లాడుతూ..."మేము రెండు రోజులుగా చాలా ఇబ్బందులు పడ్డాం..అన్నం వండుకోవడానికి గ్యాస్ లేదు, పిల్లల కోసం పాల పొడి దొరకలేదు.ఈ రోజు లయన్స్ క్లబ్ ఇచ్చిన సహాయం మాకు ప్రాణాధారంలా ఉంది"అని కన్నీళ్లు పెట్టుకున్నారు. మరొక బాధితుడు మాట్లాడుతూ.."నా ఇల్లు మొత్తం నీళ్లలో మునిగిపోయింది.అన్నం పెట్టుకోవడానికి కూడా ఏమీ మిగల్లేదు.ఈ సహాయం లేకపోతే మా పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది.మాకు అండగా నిలిచిన క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు" తెలిపారు.

**సేవా భావంతో ముందుకొచ్చిన లయన్స్ క్లబ్..**

లయన్స్ క్లబ్ సభ్యులు బాధితులకు 130 కిట్లు అందజేశారు.ప్రతి కిట్‌లో బియ్యం,కూరగాయలు, నూనె,పప్పులు,పిల్లల కోసం పాలు,బిస్కెట్లు ఉండేలా ఏర్పాట్లు చేశారు.సీఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు.పోలీసులు కూడా సహకరించారు.ఈ సందర్భంగా సీఐ వెంకటరాజ గౌడ్ మాట్లాడుతూ..."విపత్తు సమయంలో ముందుకొచ్చి సహాయం చేయడం గొప్ప విషయం.సమాజానికి స్ఫూర్తినిచ్చే ఈ కార్యక్రమం మరింత మందిని సేవా కార్యక్రమాల వైపు ప్రేరేపిస్తుందనీ అన్నారు.సహాయం పొందిన బాధితులు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, "ఈ సమయంలో మాకు మీరే బలంగా నిలిచారు. మేము ఎప్పటికీ మర్చిపోలేం" అన్నారు. కార్యక్రమంలో ఎస్సై బాలరాజు,లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీవరసిద్ధి వినాయక మండపంలో మహా అన్నదానం





**మందమర్రి,సెప్టెంబర్02(సూర్యరేఖ)** పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలోని శివాని పాఠశాల పక్కన గల శ్రీవరసిద్ధి వినాయక మండపం వద్ద మంగళవారం భక్తులు వినాయకునికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాయలింగును ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహూకరించారు.ఈ సందర్భంగా మండపం కమిటీ సభ్యులు బింగి రాజన్న,సొతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా విఘ్నేశ్వరుని ప్రతిష్టించి ఇక్కడ పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వినాయకుని ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గణనాథున్ని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో అల్వాల సదానందం,బింగి వినయ్, బింగి శివకుమార్,బొల్లి శ్యాంబాబు రాంబాబు,గోపి కృష్ణ,రాజు,భక్తులు,పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నరేంద్రమోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి





**అమిరిశెట్టి రాజ్ కుమార్**

**మంచిర్యాల,సెప్టెంబర్02(సూర్యరేఖ)** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలని బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ళ జోనల్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం అమిరిశెట్టి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికలలో భాగంగా ఓటు చోరీ సభలు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తల్లిపైన అనుచిత వాఖ్యలు చేసి ప్రధానమంత్రిని కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మూడుసార్లు దేశ ప్రజలు నిన్ను తిరస్కరించినా నీకు సిగ్గు రావడం లేదని మండిపడ్డారు.ప్రపంచ దేశాలు నరేంద్రమోడీని కీర్తిస్తుంటే రాహుల్ జీర్ణించుకోలేని దద్దమ్మ అన్నారు.భవిష్యత్తులో దేశ ప్రజలు రాహుల్ కు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఇకనైనా రాహుల్ బుద్ధి మార్చుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ నిన్ను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు కర్రె చక్రవర్తి,ప్రధాన కార్యదర్శి మేరడి కొండ శ్రీనివాస్,బింగి సత్యనారాయణ రెడ్డి మల్లఅశోక్,మద్ది సుమన్ పచ్చ వెంకటేశ్వర్లు చిరంజీవి రాజబాబు కుమార స్వామి నరేందర్ సతీష్ సత్యనారాయణ,విష్ణు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజం..

**మండల విద్యాధికారి బాలాజీ.**




**నారాయణపేట,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రైమరీ స్కూల్లో హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న సయ్యద్ నసీరుద్దీన్ ఖాద్రి పదవి విరమణ సందర్భంగా మండల విద్యాధికారి బాలాజీ,మాజీ సర్పంచ్ జయలక్ష్మి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి చాణిక్య,పిఆర్ టియు జిల్లా అధ్యక్షులు జనార్ధన్,లు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంతో సేవ చేస్తూ కోటకొండ గ్రామంలో స్కూల్ అభివృద్ధి కోసం కృషిచేసిన సయ్యద్ నసీరుద్దీన్ ఖాద్రి ఎంతో కృషి చేశారు.అలాగే ప్రభుత్వ ఉద్యోగులు వారి జీవితంలో పదవి విరమణ సహజం అనిఅన్నారు.ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు సన్మానం చేసి,పదవి విరమణ సందర్భంగా వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.హెడ్మాస్టర్ పవన్ చంద్రకాంత్ పావని రవీంద్ర నాయక్,సంధ్య,జిహెచ్ ఎం.సునీత,షేర్ కృష్ణారెడ్డి,టీచర్స్ యూనియన్ లీడర్స్ రఘువీర్, జనార్ధన్, చిన్న నర్సింలు విశ్వనాథ్ రెడ్డి సయ్యద్ నసిరుద్దీన్ ఖాద్రి కుటుంబ సభ్యులు,అంగన్వాడీ టీచర్స్ యువకులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల సందర్భంగా సాయి భోజన అన్నదానం..



**బెల్లంపల్లి,సెప్టెంబర్02(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం బాయిజమ్మ సాయిసేవాట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి భోజన అన్నదాన కార్యక్రమం జరిగింది.నిత్యదాతల సహకారంతో గర్భిణీలు బాలింతలు,డయాలసిస్ రోగులు,అన్నార్తులకు అన్నదానం చేశారు.సేవను పొందినవారు ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో ఈ సేవలు కొనసాగుతాయని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు మరియు దాతలు పాల్గొన్నారు.సహాయం అందించదలచిన వారు 8106550532, 9959269975, 9949041595ను సంప్రదించవచ్చు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు..

**ముందస్తు అనుమతి లేకుండ,ర్యాలీలు, సమావేశాలు,బహిరంగ కార్యక్రమాలు,సభలు నిషేధం.**

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**




**నారాయణపేట, సెప్టెంబర్ 02 (సూర్యరేఖ)** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్"అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ...30 పోలీస్ ఆక్ట్ సెప్టెంబర్ 30వతేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికా రుల అనుమతులు లేకుండ ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు,ధర్నాలు వంటి కార్యక్రమాలు బహిరంగ సభలు,ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగ కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పైకార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు జనసమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను,మతాల మధ్య చిచ్చుపెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు.చట్ట పరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు.నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని,ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకుని అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు

**రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల,సెప్టెంబర్02(సూర్యరేఖ)** అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లను అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ,గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల ఆఫీసర్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి. చంద్రయ్య,అధికారులతో కలిసి హాజరై లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు.ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.గత 10 సంవత్సరాలుగా అర్హులకు అందని రేషన్ కార్డులను ప్రభుత్వం అందించిందని, రూ.500 రాయితీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు



సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో 20వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసి పంట సాగుకు ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని,సాగు దశకు అనుగుణంగా రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు కార్యచరణ ప్రకారం యూరియా ఇతర ఎరువులను అందించాలని రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రసీదులు చారి చేయడంతో పాటు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో ఇటీవల అక్రమ రవాణా జరుగుతున్న వాహనాన్ని పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు,సాగు చేస్తున్న భూమి వివరాలు,ఆధార్ అనుసంధానం ప్రకారం అధిక మొత్తంలో యూరియా,ఇతర ఎరువుల కొనుగోలు చేసినట్లయితే వివరాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు.రెండు పడక గదల ఇండ్లను అర్హులకు మాత్రమే అందిస్తామని, ఉద్యోగులు,ఇండ్లు కలిగిన వారు అనర్హులకు కేటాయించడం జరుగదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని బిల్లులు మంజూరు చేసేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 3వేల ఇందిరమ్మ ఇండ్లకు 1లక్ష రూపాయల చొప్పున అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం 230 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా భీమారం మండల కేంద్రానికి చెందిన తగరపు కావ్యకు మంజూరు చేసిన 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం ప్రారంభించారు.ఇందులో 6 లక్షల రూపాయలు ప్రభుత్వం రాయితీ అందించగా జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో 4 లక్షల రూపాయల స్వయం సహాయక సంఘాల రుణ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు






**నారాయణపేట,సెప్టెంబర్02(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు మంగళవారం నారాయణపేట జిల్లా ధన్వాడ మండలములో కంసానిపల్లె,ధన్వాడ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ విజ్ఞాన సదస్సునుచీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే.లక్ష్మీపతిగౌడ్ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ ఎన్.నాగేశ్వరిని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు,పేదవాళ్ళు అని తేడా లేదు,పేదరిక నిర్మూలనా సంక్షేమపథకాలు సామాజిక భద్రతా ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయీా అవగాహనా చేసారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థద్యారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చు అన్నారు. చిన్న పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారని అక్షరాస్యత చట్టపరమైన అవగాహన ముఖ్యంగా సమాజంలోని బలహీనవర్గాలకు హక్కులు బాల్యవివాహేలు, బాలకార్మిక చట్టాలు తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే,పెద్ద వారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ స్త్రీ,పురుష ఆధికృత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్త పరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు.వరకట్న వేదింపులు,సఖి సెంటర్,వోల్డిగే హెూమ్,గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన,ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి,అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సలహాల కోసం15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సైమన్,పంచా యత్ సెక్రెటరీ,జె.జయలక్ష్మి,కె.శ్రీనివాసరావు,పోలీస్ సిబ్బంది అరవింద్ కుమార్,తదితరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జలమండలిలో 22 మంది ఉద్యోగులు పదవీ విరమణ

**హైదరాబాద్,సెప్టెంబర్ 02 (సూర్యరేఖ)** జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 22 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు.వీరిలో ఈ-ఎన్ సి,డైరెక్టర్ ఆపరేషన్స్-2 విఎల్ ప్రవీణ్ కుమార్,డైరెక్టర్ ఆపరేషన్స్-1 అమరేందర్ రెడ్డి,చీఫ్ జనరల్ మేనేజర్,లు రాజేందర్, రామకృష్ణ,జిఎమ్ దామోదర్ రెడ్డి సహా..పలు స్థాయుల్లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు.బోర్డులో వివిధ స్థాయుల్లో పని చేస్తూ రిటైర్ అయిన వీరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో నాణ్యమైన సమయం గడపాలని, జీవితం సంతోషంగా ఉండాలని వారు ఆకాక్షించారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాల్ని చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ సీజీఎంలు జిఎంలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**నారాయణపేట,సెప్టెంబర్02(సూర్యరేఖ)** నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి హైదరాబాదులో మంగళవారం ఎస్సీ,ఎస్టీ,వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్,ని మర్యాదపూర్వకంగా కలిశారు.తమ సొంత నియోజకవర్గంలోని ధన్వాడ మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహానికి నూతన భవనాన్ని మంజూరు చేయాలని నియోజకవర్గంలోని రోడ్డు కనెక్టివిటీ లేని తండాలకు రోడ్ల మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు.మంత్రి స్పందించి త్వరలో మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## వినాయక నిమర్జన ఊరేగింపును ఐక్యత, సామరస్య భావంతో ముందుకు సాగాలి..

**నాంపల్లి,హైద్రాబాద్, సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించుకొని నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు అన్నప్రసాదాలు భక్తులకు అందజేసి స్వామి కృపకు పాత్రులై వినాయక నిమర్జన ఊరేగింపును ఐక్యత సామరస్య భావంతో ముందుకు సాగాలని శ్రీ పరశురామ సేవా మండల వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియ మండపాల నిర్వాహకులకు హితవుపలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నవరతన్ ఇండోరియ మాట్లాడుతూ... వినాయక నిమర్జన ఊరేగింపును వాహనాలను తొందర పాటుతో కాకుండా ఇతరులకు ఇబ్బంది కలగకుండా క్రమ పద్ధతితో తీసుకువెళ్లాలని కోరారు.కొందరు ఊరేగింపులో అశ్లీల నృత్యాలు చేయడం అభ్యంతరకరమైన ప్రసంగాలు చేయడం మరియు పాటలు పాడటం పూర్తిగా చేయగూడదన్నారు.స్వచ్ఛంద సేవకులు,ఊరేగింపు నిర్వాహకులు భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయాలని తెలిపారు.వినాయక నిమర్జన ఊరేగింపును ఐక్యత,సామరస్య భావంతో గొడవలకు పోకుండా ముందుకు సాగాలని సూచించారు.విద్యుత్తు తీగల వద్ద నిర్వాహకులు జాగ్రత్తలు వహించాలన్నారు.ప్రాణం ఎంతో విలువైనదని,తల్లిదండ్రుల,భార్యపిల్లల ఆశలను దూరం చేయకూడని,నిర్వాహకులు ఆప్రాంతంగా నిమర్జన వేడుకలు సంపూర్తి చేసుకోవాలని నవరతన్ ఇండోరియ పిలుపునిచ్చారు.



## ప్రజల ఆరోగ్యం కోసమే ఉచితమెగా వైద్య శిబిరం :

**మిలాద్-ఉన్-నబీ ఉచిత మెగా హెల్త్ క్యాంప్..**

**డాక్టర్ హిదయతుల్లా ఖాన్,డాక్టర్ సోహెబా షుకూర్,లు**








**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 02(సూర్యరేఖ)** మిలాద్-ఉన్-నబి సందర్భంగా అత్తాపూర్‌లోని మీనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని ప్రజలు ప్రజలు సద్వినియోగించుకోవాలని డాక్టర్ హిదయతుల్లా ఖాన్ డాక్టర్ సోహెబా షుకూర్,లు అన్నారు.అన్ని ప్రధాన విభాగాలలో ఉచిత సంప్రదింపులు సరసమైన వైద్య సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఈ చొరవ సమాజానికి సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందిస్తుందన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరం ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ మహమ్మద్ జావాద్,జనరల్ సర్జరీ డాక్టర్ మొహమ్మద్ నకీ జైన్,ప్రసూతి గైనకాలజీ డాక్టర్ సోహెబా షుకూర్,వైద్యుల లభ్యత ఆర్థోపెడిక్స్ డాక్టర్ సయ్యద్ షోయబ్,డాక్టర్ ఉజైర్ మసూద్,డాక్టర్ మాజీద్ అలీ అఫ్రోజ్ ఈఎన్‌టీ డాక్టర్ అజ్మత్,నేత్ర వైద్యుడు డాక్టర్ హిదయతుల్లా ఖాన్ చర్మవ్యాధి డాక్టర్ మహమ్మద్ ఒమర్ ఫరూక్ నెఫ్రాలజీ డయాలసిస్ మార్పిడి సంరక్షణ,విధానాలు,డెంటిస్ట్రీ డాక్టర్ మహమ్మద్ నవాజ్ లు పాల్గొన్నారు.అంతేకాకుండా ఫార్మసీపై 10 శాతం తగ్గింపు ల్యాబ్ పరిశోధనలపై 15 శాతం తగ్గింపు,శస్త్రచికిత్సలపై 20 శాతం తగ్గింపు కళ్ళద్దాలపై 25 శాతం తగ్గింపు,నెల రోజుల పాటు జరిగే ఈ ఆరోగ్య శిబిరం రోగులకు ఒకే చోట అధికనాణ్యత అందుబాటులో ఉన్న సరసమైన ఆరోగ్య సంరక్షణ లభించేలా చూసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు.మరిన్ని వివరాలకు 040-35262700,040-5262701, 7396084445,7396084446 సంప్రదించాలన్నారు.




## 'మట్టి కుస్తీ'కి సీక్వెల్‌ను ప్రకటించిన విష్ణు విశాల్

తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'గట్ట కుస్తీ' (తెలుగులో మట్టి కుస్తీ) స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం 2022లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించారు మేకర్స్. కథానాయకుడు విష్ణు విశాల్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకి 'గట్ట కుస్తీ 2' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించిన ఒక అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. 'గట్ట కుస్తీ' సినిమాకు దర్శకత్వం వహించిన చెల్లా అయ్యావు ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతుండగా.. మొదటి భాగంలో నటించిన విష్ణు విశాల్, ఐశ్వర్య లక్ష్మీ ఈ సీక్వెల్‌లో కూడా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే, కరుణాస్, మునీష్కాంత్, కాళీ వెంకట్ వంటి నటులు కూడా ఇందులో కొనసాగనున్నారు. విష్ణు విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ 'విష్ణు విశాల్ స్టూడియోస్'తో పాటు 'వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్'తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## 'ఓజీ' కొత్త గ్లింప్స్.. విలన్ పాత్ర పరిచయం

'ఓజీ' సినిమా నుంచి కొత్త గ్లింప్స్ రిలీజ్ చేశారు. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉదయం.. కారుపై ఓజీ కూర్చున్న ఓ కొత్త లుక్ రిలీజ్ చేశారు. ఇప్పుడు గ్లింప్స్ వీడియో విడుదల చేశారు. ఇందులో విలన్ పాత్రధారిని పరిచయం చేశారు. అతడి పాత్ర పేరు ఓమి. బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ ఈ రోల్ చేశాడు. సదరు పాత్రతో గ్లింప్స్ చివరలో హ్యాపీ బర్త్ డే ఓజీ అని చెప్పించారు. అంతా బాగానే ఉంది గానీ పవన్ పుట్టినరోజు సందర్భంగా అతడిని హైలైట్ చేసే గ్లింప్స్ లాంటిది పడితే అభిమానులు కాస్త ఖుషీ అయ్యేవారు. అలా కాకుండా హీరో కంటే విలన్ పాత్రకు ఎక్కువ ఎలివేషన్స్ ఇచ్చేలా గ్లింప్స్ రిలీజ్ చేయడం కాస్త విచిత్రంగా అనిపించింది. ఎప్పటిలానే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ బాగున్నాయి. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాని ఈ నెల 25న థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. సుజీత్ దర్శకుడు కాగా తమన్ సంగీతమందించాడు. డీవీవీ దానయ్య నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ఈ సినిమాకు అభిమానుల్లో బజ్ గట్టిగానే ఉంది. పవన్ గత చిత్రం 'హరిహర వీరమల్లు' దారుణంగా ఫెయిల్ అవడంతో ఈ మూవీపై ఫ్యాన్స్ బోలెడు ఆశలు పెట్టుకున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి?



## సెకండ్ పార్ట్‌లో హీరో అతడే.. మెయిన్ విలన్ క్లూ

గత వీకెండ్‌లో మూడు నాలుగు తెలుగు సినిమాలు రిలీజైతే వాటిలో కొన్నింటికి పాజిటివ్ టాక్ వచ్చింది. కానీ జనాలు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించట్లేదు. మరోవైపు మలయాళ డబ్బింగ్ మూవీ 'కొత్త లోక'కి తెలుగులో ఓ మాదిరి రెస్పాన్స్ వచ్చింది. మెట్రో సిటీల్లో ఆదివారం వరకు మంచి ఆక్యుపెన్సీ చూపించింది. తొలి నుంచి ఇది సూపర్ హీరో తరహా యూనివర్స్ అని చెప్పిన టీమ్.. ఇప్పుడు మరిన్ని ఆసక్తికర విషయాల్ని రివీల్ చేసింది. మనం పురాణాల్లో విన్న యక్షిణి పాత్రని తీసుకుని, దానికి సూపర్ పవర్స్ జోడించి 'కొత్త లోక' సినిమాని తీశారు. కల్యాణి ప్రియదర్శన్ లీడ్ రోల్ చేసింది. బడ్జెట్ కూడా రూ.35-40 కోట్ల మధ్యనే అని టాక్. అయితే ఇంత తక్కువ బడ్జెట్ పెట్టి ఈ రేంజు ఔట్ పుట్ చూపించడంపై ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు. సినిమా పాజిటివ్ టాక్ రావడంతో పాటు రూ.60-70 కోట్ల వరకు కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అంటే లాభాల్లోకి ఎంటరైనట్లే. తాజాగా ఈ చిత్రానికి వస్తున్న ఆదరణ గురించి మాట్లాడిన దర్శకుడు డొమినిక్ అరుణ్.. ఈ మూవీ ఫ్రాంచైజీలో మొత్తం ఐదు పార్ట్స్ ఉంటాయని చెప్పుకొచ్చాడు. అలానే 'కొత్త లోక' సినిమా ప్రారంభంలోనే మెయిన్ విలన్ ఎవరనేది హింట్ ఇచ్చామని పేర్కొన్నాడు. ఐదు భాగాలకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ అంతా షూటింగ్ మొదలవకముందే పూర్తి చేశామని క్లారిటీ ఇచ్చాడు. ఈ మూవీలో అతిథి పాత్రలో కనిపించి ఆకట్టుకున్న టొవినో థామస్.. రెండో పార్ట్‌లో లీడ్ రోల్ చేస్తాడనే రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే 'కొత్త లోక' తొలి పార్ట్ చివరలో దుల్కర్ సల్మాన్ కూడా కనిపించాడు. రాబోయే పార్ట్స్‌లో ఏదో ఒకదానిలో దుల్కర్ కూడా కచ్చితంగా ఉండటం గ్యారంటీ. ఇప్పటివరకు కమర్షియల్‌గా గుర్తింపు తెచ్చుకున్న కల్యాణి.. ఈ సినిమాతో మరింతగా క్రేజ్ సంపాదిస్తుండటం విశేషం.



## బెల్లంకొండ సినిమా వాయిదా.. కానీ

తెలుగులో ఒకప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ.. అప్పుడప్పుడూ విజయాలు అందుకుంటూ కెరీర్‌ను బాగానే ముందుకు తీసుకెళ్లాడు బెల్లంకొండ శ్రీనివాస్. కానీ మధ్యలో 'ఛత్రపతి' బాలీవుడ్ రీమేక్‌లో నటించడం తన కెరీర్‌కు పెద్ద డ్యామేజీ అయింది. ఆ సినిమా హిందీలో సరిగా ఆడలేదు. పైగా తెలుగులో బాగా గ్యాప్ వచ్చింది. ఈ విరామం తర్వాత 'భైరవం' చిత్రంలో నటిస్తే అది నిరాశపరిచింది. ఐతే తన కొత్త చిత్రం 'కిష్కింధపురి' మీద బెల్లంకొండ శ్రీనివాస్ చాలా నమ్మకంగా ఉన్నాడు. కార్తికేయతో 'చావు కబురు చల్లగా' సినిమా తీసిన కౌశిక్ పెగల్లపాటి ఈ చిత్రాన్ని రూపొందించాడు. ఇది డివైన్ ఎలిమెంట్స్‌తో ముడిపడ్డ ఫాంటసీ హార్రర్ మూవీ. దీని టీజర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. 'రాక్షసుడు' తర్వాత శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ కలిసి నటించిన చిత్రమిది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 12న 'కిష్కింధపురి' రిలీజ్ కావాలి. ఐతే అదే రోజు 'మిరాయ్' భారీ అంచనాల మధ్య రిలీజవుతుండడంతో దానికి పోటీగా వెళ్లకపోవడం మంచిదే అన్న సందేహాలు కలిగాయి. రిలీజ్ డేట్ మార్చక తప్పదని అనుకున్నారు. ఆ ప్రకారమే 'కిష్కింధపురి' వాయిదా పడింది. అలా అని వారం, రెండు వారాలేమీ పోస్ట్ పోన్ చేయలేదు. ఒక్క రోజు ఆలస్యంగా సెప్టెంబరు 13న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. 13న అన్నది హార్రర్ చిత్రాలకు సెంటిమెంటుగా కలిసొచ్చే డేట్. హార్రర్ చిత్రాల టైటిళ్లు కూడా ఈ నంబర్‌తో పెడుతుంటారు. '13 బి' అందుకు ఉదాహరణ.

## సరికొత్త అందాలతో మెరిసిన ఖుషి కపూర్



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,